క్లుప్తంగా

అభిషేక్ సింఘ్వీని కలిసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు


శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే

ఖానాపూర్: హైదరాబాద్‌లోని సెరటాన్ హోటల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సీఎల్పీ సమావేశంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పాల్గొన్నారు. తెలంగాణ నుంచి రాజ్యసభ అభ్యర్థిగా ఖరారైన అభిషేక్ సింఘ్వీని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

బాధ్యతల స్వీకరణ


వసంత్‌ను సన్మానిస్తున్న నాయకులు, సిబ్బంది

లక్ష్మణచాంద: లక్ష్మణచాంద ఏవోగా వసంత్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ప్రవీణ్‌కుమార్ బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి పర్సనల్ సెక్రెటరీగా వెళ్లారు. ఆయన స్థానంలో బదిలీపై వసంత్ వచ్చారు. స్థానిక రైతు వేదికలో బాధ్యతలు స్వీకరించిన ఆయన్ను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజేశ్వర్, నాయకులు ఈటెల శ్రీనివాస్ సన్మానించారు. ఏఈవోలు పవిత్ర, సుస్మిత, రైతులు, సిబ్బంది ఉన్నారు.

దత్త పాదుకలకు పూజలు


పాదుకల వద్ద హోమం, యాగం చేపడుతున్న వేదపండితులు

సారంగపూర్:అవధూతానంద సరస్వతీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహం ఏర్పాటు చేసి ఏడాది పూర్తయిన సందర్భంగా గిరివర్ పర్వతం, పిఠాపురం నుంచి సేకరించిన శిలలతో తయారు చేసిన దత్త పాదుకలను సోమవారం ప్యారమూర్‌లోని దత్తాత్రమానికి తరలించారు. హోమం, అభిషేకం తదితర పూజలు చేపట్టారు. గ్రామాల నుంచే కాక మహారాష్ట్ర నుంచి భక్తులు తరలివచ్చారు. అనంతరం దత్త పాదుకలను దిలావర్‌పూర్ మండలం కదిలి పాపహరేశ్వర ఆలయం సమీప వనంలో ప్రతిష్ఠిస్తామని నిర్వాహకులు తెలిపారు. రాఖీ పురస్కరించుకొని దత్తాశ్రమంలో భక్తులు ఒకరికొకరు రాఖీలు కట్టుకున్నారు.

సన్మానం


ఎన్‌టీ లావణ్యను సన్మానిస్తున్న మాల సంఘం సభ్యులు

లక్ష్మణచాంద: మండలంలోని చామన్‌పెల్లికి చెందిన హైకోర్టు న్యాయవాది ఎన్‌టీ లావణ్య కాంగ్రెస్ పార్టీ మీడియా–కమ్యూనికేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా ఇటీవల నియమితులయ్యారు. మండలకేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమెను మాల సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. నాయకులు రంజిత్, బొడ్డు లక్ష్మణ్, ఎన్‌టీ రాజేశ్వర్, వెంకటస్వామి, పురుషోత్తం, శ్రీనివాస్, గంగాధర్, మహేశ్వర్, ఈశ్వర్, విజయ్, అజయ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలో పారిశుధ్య పనులు


పారిశుధ్య పనులు చేయిస్తున్న ఎంపీవో

ఖానాపూర్: మండలంలోని మస్కాపూర్ గ్రామంలో కేజీబీవీలో ఎంపీవో రత్నాకర్‌రావు ఆధ్వర్యంలో సోమవారం పారిశుధ్య పనులు చేపట్టారు. పరిసరాల్లో పిచ్చిమొక్కలను సిబ్బందితో తొలగించి, దోమల నివారణకు పిచికారీ చేయించారు. అనంతరం వంట గదులు, కేజీబీవీ పరిసరాలను సందర్శించి పలు సూచనలు చేశారు.

మోటారుకు మరమ్మతు

ఖానాపూర్: పట్టణంలోని 5వ వార్డు పరిధిలో ఇంద్రానగర్‌లో మోటారు పనిచేయకుండా మొరాయించింది. కౌన్సిలర్ పరిమి లతసురేష్ చొరవతో సోమవారం మరో మోటారును తెప్పించి మున్సిపల్ సిబ్బందితో బోరుకు బిగింపజేశారు. దీంతో నీటి సరఫరాను పునరుద్ధరించారు. మున్సిపల్ సిబ్బంది జావీద్, గంగాధర్, తదితరులు ఉన్నారు.


మాజీ ఎమ్మెల్యే నారాయణ్‌రావుపటేల్‌కు రాఖీ కడుతున్న సోదరి తారాబాయి


బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు మోహన్‌రావు పటేల్‌కు రాఖీ కడుతున్న సోదరి తారాబాయి


ఖానాపూర్: మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యంకు రాఖీ కడుతున్న మహిళ

ఘనంగా రాఖీ వేడుకలు


ఎమ్మెల్యే రామారావుపటేల్‌కు రాఖీ కడుతున్న ఆయన సోదరి శాంతాబాయి

జిల్లావ్యాప్తంగా రాఖీ పౌర్ణమి వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకొన్నారు. తమ సోదరులకు అక్కాచెల్లెళ్లు రాఖీలు కట్టి మిఠాయి తినిపించారు. భైంసాలోని ఎస్‌ఎస్ కాటన్‌లోని ఎమ్మెల్యే రామారావు పటేల్ నివాసంలో సోదరి శాంతా బాయి ఎమ్మెల్యేతోపాటు వారి సోదరులు భీంరావు పటేల్, దత్తాత్రేయ పటేల్‌కు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే తనయుడు సతీశ్‌పవార్‌తోపాటు కుటుంబసభ్యులు రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే నారాయణ్‌రావు పటేల్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి.మోహన్‌రావు పటేల్‌ను వేర్వేరుగా వారి నివాసాల్లో సోదరి తారాబాయి రాఖీ కట్టారు. - సాక్షి నెట్‌వర్క్


ముధోల్‌లో ఎమ్మెల్యేకి రాఖీలు కడుతూ..


తానూరు అంగన్‌వాడీ కేంద్రంలో..


నిర్మల్‌లో సోదరులకు రాఖీ కడుతూ..


కుభీర్‌లో..


దస్తురాబాద్‌లో..


బాసర: అన్నయ్యకు రాఖీ కడుతూ..


లోకేశ్వరం: రాఖీ అకారంలో కూర్చున్న వేదం పాఠశాల విద్యార్థులు


కుంటాల: కల్లూరు కేజీబీవీలో..

అటెన్షన్ ప్లీజ్.. కోతకు గురైన రోడ్డు



తానూరు: ఇలేగాం నుంచి ఉమ్రి(కే) గ్రామానికి వెళ్లేదారిలో వంతెన వద్ద రోడ్డు కురిసిన భారీ వర్షానికి కోతకు గురైంది. రాకపోకలు సాగించే ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయాన్ని అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదని వాపోతున్నారు. రోడ్డుకు మరమ్మతు చేపట్టేలా అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి : గిరీశ్, పీఆర్‌ఏఈ, సెల్: 98495 06521

విరబూసిన 'అడవి రాఖీ'

నిర్మల్‌ఖిల్లా: నిర్మల్ సమీప అటవీప్రాంతంలో అడవి రాఖీ పుష్పం విరబూసింది. ఇది అచ్చం రాఖీలాగే కనిపించి ప్రకృతి ప్రేమికులను కనువిందు చేసింది. దీన్ని 'అడవి రాఖీ తీగ పుష్పం'గా పిలుస్తారని, తీగజాతి మొక్కగా పెరిగి పూలు అచ్చం రాఖీని పోలి ఉంటాయని సారంగాపూర్ మండల అటవీ డిప్యూటీ రేంజ్ అధికారి మహమ్మద్ నజీర్‌ఖాన్ తెలిపారు. శాస్త్రీయ పరిభాషలో దీన్ని 'పాసీఫ్లోరా ఫోయిటిడా'గా పిలుస్తారని వివరించారు.



బదిలీపై వెళ్లిన ఏఈవోకు సన్మానం

తానూరు: దౌలతాబాద్ క్లస్టర్ ఏఈవోగా పనిచేసిన పవన్‌ను జౌలా(బి) క్లస్టర్‌కు బదిలీపై వెళ్లడంతో ఆయన్ను సోమవారం హంగిర్గా గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. మాజీ సర్పంచ్ సాయినాథ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు భుజంగ్‌రావ్, ఉపాధ్యక్షులు సుధాకర్ పటేల్, బొల్లిపెల్లి అరవింద్, పంతులు లక్ష్మణ్ అప్పా, రైతులు పాల్గొన్నారు.

ఏఈవోలకు సన్మానం

కుంటాల: మండలంలోని ఓలా ఏఈవో శ్రీధర్ బదిలీపై భైంసా మండలం కోతుల్‌గాం వెళ్లారు. సారంగాపూర్ మండలం ఆలూరు ఏఈవో పనిచేసిన శ్రీనివాస్ బదిలీపై ఇక్కడకు వచ్చారు. వీరిని సోమవారం ఓలాలో రైతులు సన్మానించారు. రైతులు కర్ల బక్కయ్య, నాలం సాయన్న, వాజిత్ ఉన్నారు.


పవన్‌ను సన్మానిస్తున్న గ్రామ కమిటీ సభ్యులు

- ఓలా గ్రామానికి చెందిన హుస్సేన్ ఖానాపూర్‌లో డీఓపీగా పనిచేస్తూ ఇటీవల స్వాతంత్ర వేడుకల్లో భాగంగా ఉత్తమ పురస్కారం అందుకున్నారు. సోమవారం ఆ యన్ను గ్రామస్తులు సన్మానించారు. లోలం రామానంద్, కర్ల బక్కయ్య, వాజిత్, నిమ్మల మహేశ్, ముజ్జు పాల్గొన్నారు.

డీసీసీబీ వైస్ చైర్మన్ పుట్టినరోజు వేడుకలు

లక్ష్మణచాంద: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ ఎర్ర రఘునందన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. వడ్యాల్‌లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో రఘునందన్ రెడ్డితో కేక్ కట్ చేయించారు. సిబ్బంది ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పీఏసీఎస్ వైస్ చైర్మన్ వెంకటరాజు, సీఈవో ఉదయ్, ఏసీఈవో శ్రీనివాస్‌రెడ్డి," ఎబ్బంది నర్సయ్య, వెంకటరమణ, సాయికుమార్, సతీశ్, రాజేశ్వర్ పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న రఘునందన్‌రెడ్డి

షరతు లేని రుణమాఫీ చేయాలని నిరసన

ఖానాపూర్: రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి షరతు లేకుండా రుణమాఫీ చేయాలని మండలంలోని ఎర్వచింతల్ గ్రామ రైతులు బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి సోమవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు రుణమాఫీ చేస్తానని చెప్పినా ప్రభుత్వం 30 కిపైగా నిబంధనలు విధించిందన్నారు. దీంతో సగానికిపైగా రైతుల పంట రుణాలు మాఫీ కాలేదన్నారు. ఎలాంటి షరతులు లేకుండా రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. మాజీ సర్పంచ్ కొడారి గోపాల్, మాజీ వైస్ ఎంపీపీ వాల్‌సింగ్, రైతులు భీమ్లానాయక్, లఖియానాయక్, లక్ష్మన్, సమ్యానాయక్ తదితరులు ఉన్నారు.


నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

భారత్ బంద్ విజయవంతం చేయండి

లక్ష్మణచాంద: ఈనెల 21న నిర్వహించే భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని జిల్లా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్షుడు రంజిత్ కోరారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ రాష్ట్ర మాల సంఘం భారత్ బంద్‌కు పిలుపునిచ్చిందన్నారు. గ్రామాల మాల సోదరులు అధికసంఖ్యలో ఈ బంద్‌లో పాల్గొనాలని కోరారు. అనంతరం మండల ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట తాత్కాలిక కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు బొడ్డు లక్ష్మణ్, నక్క రాజన్న, రాజేశ్వర్, ఎన్‌టీ రాజేశ్వర్, వెంకటస్వామి, పురుషోత్తం, జగదీశ్వర్, నాయకులు ఈశ్వర్, శ్రీనివాస్, మహేశ్, సుధీర్, విజయ్, అజయ్, శేఖర్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రంజిత్

సంక్షిప్తంగా

ఘనంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

ఖానాపూర్: పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఖానాపూర్ మండల ఫొటో, వీడియోగ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఫొటోగ్రఫీ సృష్టికర్త లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. మండల గౌరవ అధ్యక్షుడు కాశీనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతామణి కృష్ణస్వామి, సభ్యులు ఉన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

ఖానాపూర్: కోల్‌కతాలో వైద్యురాలి హత్యచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు సునారికారి రాజేష్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. హత్య ఘటనపై ఉన్నతాధికారులతోపాటు సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలన్నారు. బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

ఆర్థికసాయం

పెంబి: మండల కేంద్రానికి చెందిన మంగలి రమేశ్ కుమార్తె వివాహానికి ఆయనతో చదివిన పెంబి జెడ్పీహెచ్‌ఎస్ 1999–2000 టెన్త్ బ్యాచ్ మిత్రులు ఆర్థికసాయం అందించారు. సోమవారం రూ.25వేల నగదు అందించి తమ ఉదారతను చాటారు. శంకర్, మతీన్, కిరణ్, చిరంజీవి, రాజేందర్, రమేశ్, ఇస్మాయిల్, కృష్ణ చైతన్య ఉన్నారు.

మహోర్ వెళ్లిన భక్తులు

కుంటాల: మండలంలోని గ్రామాల నుంచి భక్తులు మహారాష్ట్రలోని మహోర్ రేణుకా ఎల్లమ్మ దేవి దర్శనానికి వెళ్లారు. అక్కడ జరిగే రాఖీపౌర్ణమి వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నేటి తరానికి ఆదర్శం పాపన్నగౌడ్

- ఎమ్మెల్యే రామారావు పటేల్

ముధోల్: నేటి తరానికి సర్వాయి పాపన్నగౌడ్ ఆదర్శమని ఎమ్మెల్యే రామరావు పటేల్ అన్నారు. మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సోమవారం సర్వాయి పాపన్న గౌడ్ 374వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పాపన్నగౌడ్ జీవితం గురించి నేటితరం తెలుసుకోవాలని, ఆయన బాటలో నడవాలని కోరారు. మాజీ జెడ్పీటీసీ నర్సాగౌడ్, మాజీ సర్పంచ్ వెంకటాపూర్ రాజేందర్, మాజీ ఎంపీటీసీలు దేవోజీ భూమేశ్, శ్రీనివాస్‌గౌడ్, పోతన్నయాదవ్, డా. రామకృష్ణగౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్, బీజేపీ మండల అధ్యక్షుడు పోతన్న, నాయకులు తాటివార్ రమేశ్, విశ్వంబర్, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

రాజరాజేశ్వరాలయంలో పూజలు

కుంటాల: శ్రావణ సోమవారం సందర్భంగా మండలంలోని సూర్యాపూర్ శ్రీ రాజరాజేశ్వరాలయంలో ఎమ్మెల్యే రామారావు పటేల్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుంటాలకు చెందిన వాంకార్ అరుణ–గంగారాం దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు అప్క గజ్జారాం, అరుణ రమణారావు, పిప్పర వెంగళరావు, రాజేశ్‌బాబు, గంగయ్య, జక్కుల గజేందర్, కళ్యాణ్ గజేందర్, మాజీ ఎంపీటీసీలు సుధాకర్, కట్ట రవి, భోజన్న, రాజన్న, సురేశ్, మహేందర్, దోనిగామ రాజు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ..

కుంటాల తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే రామారావు పటేల్ సోమవారం ముగ్గురు లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేశారు. ఎంపీడీవో ఎంఏ రహీం, డీటీ నరేశ్‌గౌడ్, మాజీ ఎంపీపీలు అప్క గజ్జారాం, జీవీ అరుణ రమణారావు, రాజేశ్ బాబు, వెంగళరావు, మునీశ్వర్ రాజు పాల్గొన్నారు.

పాపహరేశ్వరాలయంలో భక్తుల సందడి

దిలావర్‌పూర్: మండలంలోని శ్రీమాతాన్నపూర్ణ కదిలి పాపహరేశ్వరాలయంలో భక్తులు తరలివచ్చి పూజలు చేశారు. దాతలు శ్రీదేవి–రవికుమార్ దంపతులు అన్నపూజ, అభిషేక పూజలు నిర్వహించారు. నిర్మల్ రూరల్ సీఐ రామకృష్ణ ప్రత్యేక అభిషేక పూజలో పాల్గొన్నారు. నర్సాపూర్(జి) ఎస్సై హన్మాండ్లు, ఏఎస్సై దేవేందర్‌గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ వెంకట్రావు పాటిల్, ఈవో భూమన్న, ఎండోమెంట్ సీనియర్ అసిస్టెంట్ జాదవ్ మాధవరావు పాటిల్, మాజీ చైర్మన్లు సంభాజీరావు పాటిల్, భుజంగరావు పాటిల్, మాజీ ఉప సర్పంచ్ జాదవ్ మారుతిరావు పాటిల్ పాల్గొన్నారు.


పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్ తదితరులు

తానూరులో..

తానూరు: బోరిగాం బాలాజీగుట్ట ప్రాంతంలో ఉన్న మహాదేవున్ని ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. హిప్నెల్లి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేపట్టారు. నాయకులు చంద్రకాంత్ యాదవ్, హిప్నెల్లి కమిటీ సభ్యులు ఉన్నారు.

ఉత్తమ ఉద్యోగికి సన్మానం

ముధోల్: జిల్లా కేంద్రంలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగిగా అవార్డు అందుకున్న ఏఎస్‌ఎం విజయను బీజేపీ నాయకులు సోమవారం సన్మానించారు. పీఏసీఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్, మాజీ ఎంపీటీసీ దేవోజీ భూమేశ్, మండల అధ్యక్షుడు కోరి పోతన్న, నాయకులు తాటివార్ రమేశ్, బత్తినోళ్ల సాయినాథ్ తదితరులు ఉన్నారు.

దస్తురాబాద్ ఎస్సైగా రాహుల్ గైక్వాడ్

దస్తురాబాద్: నూతన ఎస్సైగా రాహుల్ గైక్వాడ్ బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. పోలీస్ సిబ్బంది శ్రావణ్, లక్ష్మణ్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

జంధ్యాల పౌర్ణమి

ఖానాపూర్: పట్టణంలోని మార్కండేయ ఆలయంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జంధ్యాల పౌర్ణమిని సోమవారం ఘనంగా నిర్వహించారు. అర్చకులు పిసుపాటి పాపారావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు జంధ్యాలను ధరింపజేశారు.

బీసీ బాలుర వసతి గృహం తనిఖీ

లక్ష్మణచాంద: మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహాన్ని సోమవారం ఎంపీడీవో రాధ రాథోడ్ తనిఖీ చేశారు. హాస్టల్ పరిసరాలు, కిచెన్‌ను పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. దోమల నివారణకు హాస్టల్‌లో ఫాగింగ్ చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఎంపీవో అమీర్‌ఖాన్, పంచాయతీ కార్యదర్శి విక్రమ్‌రాజ్ తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

నిర్మల్‌చైన్‌గేట్: 11 కేవీ గాజులపేట ఫీడర్ పరిధిలో మరమ్మతు దృష్ట్యా మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏడీఈ రవి ఓ ప్రకటనలో తెలిపారు. గాజులపేట, కొమ్ము నారాయణ రైస్‌మిల్, మహేశ్వర్‌రెడ్డి క్యాంపు కార్యాలయం, బైల్ బజార్, డాక్టర్స్ లేన్ ప్రాంతాల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని వినియోగదారులు గమనించాలని కోరారు.

నేడు ర్యాలీ

లోకేశ్వరం: మండల కేంద్రంలో మంగళవారం ఉదయం 10 గంటలకు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట ర్యాలీని నిర్వహిస్తున్నామని పోరాట కమిటీ అధ్యక్షుడు ఆంజనేయులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ర్యాలీకి అన్ని గ్రామాల దళిత సంఘాల నాయకులు తరలిరావాలని కోరారు.